RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 148 బుధవారం, మార్చి 26 2025, పేజీలు - 4 వెల : 2/-
https://epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

## పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఐటీ బిల్లు
# ఆర్థికమంత్రి నిర్మలాసీతారమన్ వెల్లడి

**న్యూఢిల్లీ,మార్చి25:** కొత్త ఆదాయపు పన్ను బిల్లును పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో చర్చకు చేపట్టను న్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ప్రకటించారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025పై చర్చలకు నిర్మలా సీతారామన్ సమాధా నంఇస్తూ, ఫిబ్రవరి 13న సభలో ప్రవేశపెట్టిన కొత్త ఆదాయపు పన్ను బిల్లును ప్రస్తుతం సెలెక్ట్ కమిటీ పరిశీలిస్తోందని తెలియజేశారు. సెలెక్ట్ కమిటీ– తన నివేదికను పార్లమెంట్ తదుపరి సమావేశాల మొదటి రోజు సమర్పించ వలసి ఉంది. 'మేము దానిని వర్షా కాల సమావేశాల్లో చేపడతామని మంత్రి తెలిపారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సాధారణంగా జూలైలో మొదలై ఆగస్టు వరకు సాగుతుంటాయి. కొత్త ఆదాయపు పన్ను బిల్లు ఆమోదం పొందిన తరువాత డిజిటల్ రికార్డును కూడా మదింపునకు పరిగణనలోకి తీసుకోనున్నట్లు– సీతారామన్ చెప్పారు. 1961 చట్టంలో డిజిటల్ ప్రస్తావన లేనందున అది తరచు వివాదాస్పదం అవుతోందని, జనం కోర్టును ఆశ్రయించి, పాస్‌కోడ్‌ను పంచుకోకుండా రక్షణ కోరుతున్నారని ఆమె తెలిపాను. 'అందువల్ల డిజిటల్ ఒక వివాదంగా మారుతోంది. ఇప్పుడు ఉన్న ఆ లోటును కొత్త ఆదాయపు పన్ను బిల్లులో భర్తీ చేస్తున్నాం. బిల్లు సెలెక్ట్ కమిటీ– ముందు ఉందని ఆమె చెప్పారు. తనిఖీ,



స్వాధీనం కేసుల్లో ఆన్‌లైన్ ట్రేడింగ్, పెట్టుబడి ఖతాలు సహా వర్చువల్ డిజిటల్ స్పేస్, కంప్యూటర్ సిస్టమ్‌ల అందుబాటు– కోడ్‌ను అధిగమించే అధికారాలను పన్ను అధికారులకు కొత్త బిల్లు దత్తం చేస్తుంది. 1961 ఆదాయపు పన్ను చట్టం పరిమాణంలో సగం ఉన్న సరళీకృత ఆదాయపు పన్ను బిల్లు దావా అవకాశాన్ని, కొత్త అన్వయాన్ని కనిష్ఠ స్థాయికి చేర్చడం ద్వారా పన్నును కచ్చితత్వం చేస్తుందని ఆదాయపు పన్ను శాఖ ఇంతకు ముందు తెలియజేసింది. తయారీ రంగానికి ఊతం ఇచ్చేందుకు, ఎగుమతులను ప్రోత్సహించేందుకు, సామాన్యులకు ఉపశమనం కలిగించేందుకే కస్టమ్స్ సుంకాలను హేతుబద్ధీక రిస్తామని నిర్మలాసీతారామన్ వివరించారు. వస్తు, సేవల పన్ను నుంచి ప్రసాదాన్ని మినహాయిస్తున్నట్లు మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఆలయాలు, ప్రార్థనా మందిరాల్లో విక్రయించే ప్రసాదాలకు ఎలాంటి జీఎస్టీ వర్తించబోదని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ లేదా డిజిటల్ పన్ను ను కూడా రద్దు చేయనున్నట్లు ప్రకటించారు. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల్లో అస్థిర పరిస్థితులను తొలగించే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు– తెలిపారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025 కి ప్రతిపాదించిన 59 సవరణల్లో ఇదీ ఉంది. ఏప్రిల్ 2 నుంచి భారత్‌పై ప్రతీకార సుంకాలను విధిస్తామని అమెరికా బెదిరిస్తున్న నేపథ్యంలో.. గూగుల్, మెటా, ఎక్స్ వంటి సంస్థలకు అనుకూలంగా ఉండేలా ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ తొలగించాలనే ప్రతిపాదన తీసుకొచ్చినట్లు నిపుణులు భావిస్తున్నారు.

## మొత్తం 35 సవరణలకు అనుమతి
## లోక్‌సభలో ఫైనాన్స్ బిల్లుకు ఆమోదం



**న్యూఢిల్లీ,మార్చి25:** ఆన్ లైన్ ప్రకటనలపై 6 శాతం డిజిటల్ పన్నును రద్దు చేయ డంతో పాటు 35 ప్రభుత్వ సవరణల తో ఫైనాన్స్ బిల్లు 2025ను లోక్ సభ ఆమోది ంచింది. దీంతో బడ్జెట్ ఆమోదం ప్రక్రియ లోక్‌సభలో పూర్తయింది. ఇక రాజ్యసభలో ఫైనాన్స్ బిల్లు పై చర్చ జరగనున్నది. రాజ్యసభ కూడా ఆమోదిస్తే 2025–26 బడ్జెట్ ఆమోదం ప్రక్రియ పూర్తయినట్లే.. 2025 ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరానికి కేంద్రం స్పాన్సర్ చేస్తున్న పథకాలకు రూ 5,31,850.21 కేటాయించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ కేటాయింపు రూ. 4,15,356.25 కోట్లు–మాత్రమే. కేంద్ర ప్రభుత్వ రంగ పథకాలకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 16.29 లక్షల కోట్లు– కేటాయించారు. కొత్త ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాల వాటా, గ్రాంట్లు–, రుణాలు, కేంద్రం ప్రాయోజిత పథకాల కింద విడుదల చేసే మొత్తంతో సహా రాష్ట్రాలకు బదిలీ అయ్యే నిధులు రూ. 25,01,284 కోట్లు–. అలాగే 2025–26 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు– 4.4శాతంగా అంచనా వేస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు– 4.8 శాతంగా అంచనావేశారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో స్థూల జాతీయ ఉత్పత్తి (జిడిపి) రూ. 3,56,97,923 కోట్లు–గా అంచనా వేశారు. జాతీయ గణాంక సంస్థ విడుదల చేసిన ఈ ఆర్థిక సంవత్సరానికి సవరించిన అంచనాల ప్రకారం జిడీపీ రూ. 3,24,11,406 కోట్లు–. అంటే కొత్త ఆర్థిక సంవత్సరంలో జిడిపీ 10.1 శాతం ఎక్కువగా ఉంటుందని అంచనా.

# అసెంబ్లీకి ముట్టడికి
## యత్నించిన న్యాయవాదులు

**హైదరాబాద్,మార్చి25:** తెలంగాణ అసెంబ్లీ దగ్గర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. నిన్న న్యాయవాది హత్య ఘటనపై నిరసనగా అసెంబ్లీ ముట్టడికి న్యాయవాదులు యత్నిం చారు. అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ వైపు దూసుకువెళు తున్న న్యాయవాదులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, న్యాయవాదుల మధ్య తోపులాట జరిగింది. గన్‌పార్క్ వద్ద న్యాయవాదులను పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి నిరసలు తెలిపారు. ఈ క్రమంలోనే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరు గుతున్న నేపథ్యంలో అసెంబ్లీ ముట్టడికి న్యాయవాదులు యత్నించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకుని అదుపులోకి తీసుకుని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. గన్‌పార్క వద్ద నిరసన తెలియజేయడానికి వచ్చిన సమయంలో న్యాయవాదులు.. పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. ఎర్రబాపు ఇజ్రాయెల్ అనే న్యాయవాదిని ప్రత్యర్థి కక్షిదారు హత్య చేసిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు హైకోర్టు బార్ అసోసియేషన్ పేర్కొంది. ఇందుకు నిరసనగా మంగళవారం హైకోర్టులో విధులు బహిష్కరిస్తున్నట్లు పేర్కొంది. అయితే హైకోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల ప్రక్రియ యథావిధిగా కొనసాగుతుందని పేర్కొంది.

## గత తీర్పులను ఎలా కాదనగలమన్న ధర్మాసనం
# ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్


**న్యూఢిల్లీ,మార్చి25:** తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ విచార ణను సుప్రీం కోర్టు ఏప్రిల్ 2కు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా సుప్రీం ధర్మా సనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఫిరాయింపుల వ్యవహారాల్లో ముగ్గురు, ఐదుగురు రాజ్యాంగ ధర్మాసనాలు చర్య తీసుకునేందుకు తగిన సమయం అని చెప్పలేదని.. అలాంటప్పుడు వాటిని కాదని తామెలా వెళ్లగలమని సుప్రీం ప్రశ్నించింది. ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి ఎలా రాయగలం అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం.. పిటిషనర్ల తరపు న్యాయవా దులను ప్రశ్నించింది. పార్టీ మారిన ఎమ్మె ల్యేలకు సంబంధించి అనర్హత పిటిషన్లపై సుప్రీం కోర్టులో మంగళవారం విచారణ జరి గింది. జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తరవున సీనియర్ న్యా యవాది అరియామా



వాదనలు వినిపి స్తున్నారు. ముగ్గురు ఎమ్మెల్యేపై వేరు వేరుగా ఫిర్యాదు చేసినా స్పీకర్ స్పందించలేదని.. నోటీసు కూడా ఇవ్వలేదన్నారు. ఒక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ తరవున లోకసభ ఎన్నికల్లో పోటీ– చేసి ఓడిపోయారని దానం నాగేందర్ గురించి ధర్మాసం దృష్టికి తీసుకొచ్చారు న్యాయవాది. ఆ తర్వాత కూడా బీఆర్ఎస్‌లోనే ఉన్నామంటున్నారని తెలిపారు. ఫిర్యాదులపై ఏం చేస్తారో... నాలుగు వారాల్లో షెడ్యూల్ చేయమని మాత్రమే హైకోర్టు గతంలో ఆదేశాలు ఇచ్చిందని.. అయినప్పటికీ స్పీకర్ పార్టీ మారిన వారికి నోటీసులు ఇవ్వలేదన్నారు. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి.. విచారణ సందర్భంగా ధర్మాసనం కొన్ని వ్యాఖ్యలు చేసిన తర్వాతే నోటీ–సు ఇచ్చా రన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 13న మూడు వారాల్లో రి÷–లపై ఇవ్వాలని స్పీకర్ నోటీసు ఇచ్చారన్నారు. ఇప్పటికి మూడు వారాలు అయ్యిందని.. ఆ మూడు వారాలు, నోటీ–సులు ఎటు–వెళ్లాయో తెలీదని కౌశిక్ రెడ్డి న్యాయవాది తెలిపారు. తాము ఫిర్యాదు చేసి దాదాపు ఏడాది పూర్తి అయిందని.. ఇప్పటికీ స్పీకర్ షెడ్యూల్ కూడా చేయలేదని న్యాయవాది సుందరం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

# ఒకవైపు ఎండలు.. మరోవైపు వర్షాలు

**హైదరాబాద్,మార్చి25:** తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణం కొనసాగుతోంది.. ఓ వైపు ఎండలు ఠారెత్తిస్తున్నాయి. మరోవైపు అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తున్నాయి.. ఓ వైపు ఎండలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజలు.. రెండు మూడు రోజుల నుంచి తగ్గిన ఉష్ణోగ్రతలతో కాస్త ఉపశమనం పొందుతున్నారు. ఈ క్రమంలో వాతావరణ శాఖ కీలక ప్రకటన జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అలాగే.. కొన్ని ప్రాంతాల్లో ద్రోణి ప్రభావంతో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.. తెలంగాణలో 2–3 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశ ముందని వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ ఛత్తీస్ ఘడ్ నుండి మధ్య మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక మీదుగా ఉత్తర కేరళ వరకు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం



వెల్లడించింది. ఈ రోజు తెలంగాణలో పొడి వాతావరణం ఉంటుంది.. ఆ తరువాత క్రమేపి రెండు నుండి మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఈ రోజు గరిష్టంగా అదిలాబాద్ లో 38.3 కనిష్టంగా హైదరాబాద్ లో 33.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, భద్రా చలం, ఖమ్మం, మహబూబ్ నగర్ లలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదయ్యాయి. ఆదిలాబాద్..38.8, నిజామాబాద్..37.8, భద్రాచలం..37.2, ఖమ్మం..37.2, మహబూబ్ నగర్..35.6, నల్లగొండ..35.5, రామగుండం..35, మెదక్..34.6, హను మకొండ..34.5, హైదరాబాద్..33.6 డిగ్రీల పగలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.. ఏపీలో ఠారెత్తిస్తున్న ఎండలు.. మంగళవారం ఏపీలోని 52 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది. నేడు శ్రీకాకుళం జిల్లా –8, విజయనగరం జిల్లా–10, పార్వతీ పురంమన్యం జిల్లా–12, అల్లూరి సీతారామరాజు జిల్లా–6, కాకినాడ–5, తూర్పుగోదావరి–6, ఏలూరు–2, ఎన్టీఆర్ జిల్లా 3 మండలాల్లో వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉంది.

## వేసవి నీటి ఎద్దడిపై కార్యాచరణ
### కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు




**అమరావతి,మార్చి25:** వేసవి నీటి ఎద్దడిపై సీఎం చంద్రబా బు ఆయా జిల్లాల కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవా లని అన్నారు. వేసవి పూర్తయ్యే వరకు జిల్లాల్లో కాల్‌సె ంటర్లు పెట్టుకో వాలని.. తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నీళ్ల సమస్యలపై జీపీఎస్ రియల్ టైమ్ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. వేసవిలో ఎక్కడా కూడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు కలెక్టర సదస్సులో ఆదేశించారు. వేసవి కాలంలో గ్రామీణ ప్రాంతాలు, పట్టణాలు ఎక్కడైనా సరే తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితి రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. దీనికోసం వేసవి కాలం పూర్తయ్యేవరకు జిల్లాలో తాత్కాలిక కాల్ సెంటర్లు ఏర్పాటు చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. మంచినీళ్ల సమస్య ఎక్కడైనా తలెత్తినా దాన్ని రియల్ టైమ్‌లో పర్యవేక్షించి పరిష్కరించాలని సీఎం చంద్రబాబు అన్నారు.



### విద్యారంగంపై తీవ్ర నిర్లక్ష్యం
– హరీష్ రావు

**హైదరాబాద్,మార్చి25:** టీచర్ల రిక్రూట్‌మెంట్ జరిగినా.. ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ ఔట్స్ పెరగ డం ఏమిటని తెలంగాణ అసెంబ్లీలో బీజేపీ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి ప్రభు త్వ విద్యా వ్యవస్థపై తీవ్ర విమర్శలు చేశారు. బడ్జెట్ పద్దులుపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా వాడీవేడి చర్చ సాగింది. బీఆర్ఎస్ ప్రభుత్వం 26 వేల మందిని మాత్రమే రిక్రూట్ చేసిందని, ఇక కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే క్రెడిట్ తీసుకుంటుందని రాకేశ్ రెడ్డి విమర్శించారు.

## తెలంగాణ క్యాబినెట్
# విస్తరణకు గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్,మార్చి25:** ఎప్పుడెప్పుడా అని ఆశావహులు ఎదురుచూస్తోన్న తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహుర్తం దగ్గరపడింది. ఉగాది కానుకగా తెలంగాణ మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నాలుగు మంత్రి పదవులు, డిప్యూటీ స్పీకర్, చీఫ్‌విప్ పదవుల భర్తీకి ఆమోద ముద్ర పడింది. అయితే కేబినెట్‌లో రెండు బెర్తులను పెండింగ్‌లో పెట్టాలని నిర్ణయించినట్లు తెలు స్తోంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్, కేసీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో తెలంగాణ సీఎం, కాంగ్రెస్ కీలక నేతలతో



ఢిల్లీలో సోమవారం సుదీర్ఘ సమావేశం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్.. అధిష్టానంతో భేటీ అయ్యారు. తెలంగాణలో ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరిం చారు. పార్టీ బలోపేతంపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. అన్ని విషయాలతో పాటు కేబినెట్ విస్తరణపై కూడా చర్చ జరిగిందని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. మార్పు నినాదంతో కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టి ఏడాదిన్నరయింది. అదిగో ఇదిగో అంటూ కేబినెట్ విస్తరణ ఆశవహులను ఊరిస్తూనే ఉంది. ప్రస్తుతం సీఎం సహా 12 మంత్రులు వున్నారు. లెక్క ప్రకారం కేబినెట్‌లో మరో ఆరు గురికి చోటు వుంటుంది.

## జమిలి ఎన్నికల జెపిసి
# గడువు పొడిగింపు



**న్యూఢిల్లీ,మార్చి25:** ఒకే దేశం–ఒకే ఎన్నిక'పై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ పదవీకాలాన్ని 2025 వర్షాకాల సమావేశాల చివరి వారం మొదటి రోజు వరకు పొడిగించే ప్రతిపాదనను లోక్‌సభ మంగళవారం ఆమోది ంచింది. 'ఒకే దేశం–ఒకే ఎన్నిక' బిల్లు 2024 , కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు– 2024 పై లోక్‌సభలో నివేదిక సమర్పించడానికి సమయాన్ని పొడిగించాలని జాయింట్ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ పిపి చౌదరి మంగళవారం ప్రతిపాదించారు. దీనిని సభ మూజువాణి ఓటు– ద్వారా ఆమోదించింది. దేశవ్యాప్తంగా ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించేందుకు తీసుకువచ్చిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ అధ్యక్షతన వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై మోడీ ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది.

# బెట్టింగులపై ప్రత్యేక దృష్టి: పోలీస్ కమిషనర్





**మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :**పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం ఐపీఎల్ బెట్టింగులపై ప్రత్యేక దృష్టి పెట్టి పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. పోలీస్ కాన్ఫరెన్స్ హాలో పోలీస్ అధికారులతో జరిగిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారిగా నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్,పోక్సో కేసులలో చేసిన దర్యాప్తు, విచారణ స్థితిగతులు, పెండింగ్ కేసుల పురోగతిపై సమీక్ష జరిపారు. సత్వర పరిష్కారం, సక్రమ విచారణ కోసం సంబంధిత దర్యాప్తు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...బెట్టింగ్,లోన్ యాప్ కార్యకలాపాలపై పూర్తిగా నిఘాను పెంచాలని, బెట్టింగ్ నిర్వహిస్తున్నారని సమాచారం వస్తే చాలు వెంటనే దాడులు చేయాలని ఆదేశించారు .సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్షల నుండి తప్పించుకొలేరనే భావన నేరస్తుల్లో కలిగించాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు.కీలకమైన కేసుల్లో..కేసు నమోదు నుంచి అభియోగ పత్రాలు దాఖలు వరకు ప్రతి అంశలో కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విధిగా విజబుల్ పోలీసింగ్ అమలు చేయాలని తద్వారా నేరాలు నియంత్రణలో వుంటాయని అన్నారు. ఎట్టి పరిస్థితులలో పోలీస్ కమిషనరేట్ పరిధిలో అక్రమ రవాణా జరుగరాదని, అధికారులు సమన్వయంతో పటిష్టమైన నిఘా పెడుతూ పూర్తిగా కట్టడి చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా తీవ్రమైన నేరాలు, పోక్సో, ఎస్సీ ఎస్టీ కేసుల దర్యాప్తుల్లో మరింత నాణ్యత ప్రమాణాలను పాటించాలని, పెండింగ్ ఉన్న ఎఫ్ఎస్-ఎల్ రిపోర్ట్స్, పోస్టుమార్టం రిపోర్ట్స్, నేరస్తుల అరెస్టు చేయని కేసులలో నేరస్తులను అరెస్టు చేసి త్వరగా ఇన్వెస్టిగేషన్ పూర్తిచేసి చార్జిషీట్ దఖాలు చేయాలని సూచించారు.అలవాటుగా నేరాలు చేసే నేరస్తులపై హిస్టరీ షీట్‌లను తెరచి సరిహద్దు జిల్లాల పోలీస్‌స్టేషన్ల అధికారులతో నిరంతరం సమాచారాన్ని పంచుకుంటూ వారి కదలికలపై నిఘా ఉంచి వారి ద్వారా భవిష్యత్‌లో ఎటువంటి నేరాలు జరగకుండా నివారించాలి నిర్మానుష్య ప్రాంతాలను అడ్డాలుగా చేసుకొని అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్ పై తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్,ట్రైనీ ఐపిఎస్ అధికారి సాయి రిత్విక్, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, రహెమాన్, రఘు, వేంకటేశ్, సాంబరాజు, రవి, సర్వర్,శ్రీనివాసులు పాల్గొన్నారు.

# మత స్వేచ్ఛను ప్రశ్నిస్తున్న రాష్ట్ర పతి ఉత్తర్వు

**వలిగొండ విజయరాజు**



**మన ప్రజాప్రతినిధి//జహీరాబాద్:**దళితులు క్రైస్తవాన్ని స్వీకరిస్తే ఎస్సి రిజర్వేషన్ రద్దు చేయడాన్ని కుట్రగానే అర్థం చేసుకోవాలి, అగ్రకుల అణిచివేతకు గురైన దళితులను అక్కున చేర్చుకున్న వారు క్రైస్తవ మిషనరీలు. స్వాతంత్ర్యానంతరం కూడా దళితుల పై వివక్ష కొనసాగుతుందని అందుకు నిదర్శనమే ప్రెసిడెన్షియల్ ఆర్డర్ అని దళిత్ సాలిడారిటీ మూవ్ మెంట్ ( డి ఎస్ యం) వ్యవస్థాపక అధ్యక్షుడు వలిగొండ విజయరాజు అన్నారు. మంగళ వారం నాడు జహీరాబాద్ లో డి ఎస్ యం ముద్రించిన దళిత క్రైస్తవుల పై ఎందుకు ఈ వివక్ష అనే పుస్తకం పై చర్చ కార్యక్రమం నిర్వహించారు. డి ఎస్ యం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు హేమానంద్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న విజయరాజు మాట్లాడుతూ మతం మారిన దళితులకు ఎస్సి రిజర్వేషన్ రద్దు చేసే రాష్ట్ర పతి ఉత్తర్వు దళిత క్రైస్తవుల పాలిట శాపంగా మారిందని ఆరోపించారు. కేవలం దళితులకు ఈ షరతు పెట్టింది ఆనాటి అగ్రకుల పాలకులు అని దానికి వ్యతిరేఖంగా దళితులు ఐక్యంగా ఉద్యమించాలి అని పిలుపు ఇచ్చారు. దళితుల మధ్య ఈ రాష్ట్రపతి ఉత్తర్వు విభజన తీసుకువచ్చి వైరుధ్యాలను కారణం అవుతుందని ఆరోపించారు. మనువాద మూకలు రాష్ట్ర పతి ఉత్తర్వును అడ్డుపెట్టుకొని దళితుల పై వివిధ రూపాలలో దాడులకు పాల్పడుతున్నారు అని తెలిపారు. దళిత్ సాలిడారిటీ మూవ్ మెంట్ మత విశ్వాసం తో సంబంధం లేకుండా ఎస్సి రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తుందని తెలిపారు.డి ఎస్ యం ప్రధాన కార్యదర్శి ఆర్.నర్సింహులు మాట్లాడుతూ డి ఎస్ యం లో కేవలం దళిత క్రైస్తవులే కాకుండా ఆని వర్గాల వారు ఉన్నారని అన్యాయం ఎవరికి జరిగిన మాట్లాడం జరుగుతుందని తెలిపారు. మతంతో సంబందం లేకుండా దళితులు కలిసి మెలసి ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు జె.శ్రీకాంత్,జిల్లా కార్యదర్శిచిరంజీవి .ఉపాధ్యక్షుడు సి.మోహన్చింతల్ గట్టు శివరాజ్, వరాలు డాక్టర్ జాన్, రామచందర్, రత్నం ప్రకాష్ సంజీవ్,సునీల్, అశోక్, రమేష్, నర్సిములు ప్రభాకర్ మధు, పండరి, సురేష్ దాస్ .తదితరులు పాల్గొన్నారు.

# మా ప్రాణాలు పోతుంటే పట్టించుకోరా...?

**జాతీయ రహదారి వెడల్పు చేయాలని హాసన్ పర్తి లో అర్ధనగ్న ప్రదర్శన..**




**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్:**రోడ్డు ప్రమాదంలో మా ప్రాణాలు పోతుంటే ప్రభుత్వం పట్టించు కోవట్లేదని నిరసిస్తూ హాసన్ పర్తి గ్రామం లోని జాతీయ రహదారి పై వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. మంగళవారం హాసన్ పర్తి జాతీయ రహదారి పై ప్రాణాలు పోతే పట్టించుకోరా అని ప్రశ్నిస్తూ ఫ్లెక్సీతో గ్రామానికి చెందిన యువజన సంఘం ఆధ్వర్యంలో అర్ధ నగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన సంఘ నాయకులు పెద్దమ్మ శ్రీనివాస్, మేకల హరి కుమార్ మాట్లాడుతూ... గత కొంత కాలంగా జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది జనాలు మృత్యువాత పడ్డారని, దీంతో అనేక కుటుంబాలు వీధిన పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. వరుస రోడ్డు ప్రమాదాలతో ప్రజల ప్రాణాలు కోల్పోతున్న స్థానిక వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాత్రం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనేక సార్లు రోడ్డు వెడల్పు విషయమై అధికారులకు, ఎమ్మెల్యేలకు వినతి పత్రం ఇచ్చిన పట్టింపు కరువైందన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కలిసి 10 సంవత్సరాలు దాటిన ఎర్రగట్టు గుట్ట నుండి ఎల్లాపూర్ వరకు రోడ్డు వెడల్పు వేసి డివైడర్ను ఏర్పాటు చేయలేదన్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు ఎన్ హెచ్ అధికారులు ప్రభుత్వం స్పందించి జాతీయ రహదారి వెడల్పు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల రానున్న రోజుల్లో ఉద్యమం ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో దాడి రాజు యాదవ్, దికొండ బిక్షపతి, ఎస్టి సుధాకర్, నలిగేటి సాంబయ్య, నల్ల కిరణ్, పెద్దమ్మ శ్రీనివాస్, పెద్దమ్మ సుమంత్, వేల్పుల సాయి, పెద్దమ్మ క్రాంతి, శ్రీకాంత్ పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.

# తక్షణమే పొద్దు తిరుగుడు పువ్వు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

**భారతీయ కిసాన్ సంగ్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ అనిల్ కుమార్**



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 25:** మెదక్ జిల్లా నిజాంపేట, రామయంపేట మండలాలలో ప్రభుత్వం పొద్దు తిరుగుడు పువ్వు కొనుగోలు కేంద్రాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ కి భారతీయ కిసాన్ సంఘ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా భారతీయ కిసాన్ సంఘ అధ్యక్షులు డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో రైతులకు అతివృష్టి ,అనావృష్టి వల్ల తీవ్ర నష్టం జరుగుతుందని ప్రభుత్వం గుర్తించి పొద్దు తిరుగుడు పువ్వు రైతులను వెంటనే ఆదుకోవాలని కోరారు. రామాయంపేట, నిజాంపేట మండలాలలో 100 మంది రైతులు 120 ఎకరాలలో పొద్దుతిరుగుడు పంట సాగు చేస్తున్నారని తెలిపారు. రైతులు పండించిన పంటను అమ్ముకోవడానికి ఇబ్బందులు గురవుతున్నారని ఈసారైనా పొద్దుతిరుగుడు రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకొని రామాయంపేట, నిజాంపేట మండలాల్లో పొద్దుతిరుగుడు పువ్వు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. పండించిన పంటను అమ్ముకోవాలంటే కొనుగోలు కేంద్రాలు లేక ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు .దళారుల నమ్మి పొద్దు తిరుగుడు పువ్వు పంటను అమ్ముకోవడం జరుగుతుందని తెలిపారు. దీనివల్ల పొద్దుతిరుగుడు పువ్వు రైతులు ఒక క్వింటాలుకు 2300 రూపాయలు నష్టపోతున్నారని అధికారులు గమనించి పొద్దు తిరుగుడు పువ్వు పంట రైతులను ఆదుకొని మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు కేంద్రం ద్వారా పొద్దు తిరుగుడు పువ్వు పంటను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మైసయ్య, కుమ్మరి లింగం, రాజేశ్వర్ రెడ్డి, బండి గోపాలకృష్ణ ముదిరాజ్, పోతరాజు సుభాష్, జయరాం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఐ.ఎన్.టి.యు.సి లోయువతకు ప్రాధాన్యం- వైస్ ప్రెసిడెంట్ రజాక్



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 25:** సత్తుపల్లి జే.వి.యర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మినిమం వేజెస్ అడ్వసరీ బోర్డ్ చైర్మన్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఐఎన్టీయూసీ నూతన కమిటీలలో యువతకు ప్రాధాన్యమిస్తూ ఐఎన్టియుసి యూనియన్ బలోపేతానికి కృషి చేస్తున్నటువంటి కార్యకర్తలకు నియామక పత్రాలు అందజేశారు. వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐఎన్టియుసి యూనియన్ ద్వారా మాత్రమే సింగరేణి భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ సహకారాలతో , జనక్ ప్రసాద్ నాయకత్వంలో సింగరేణిలో నూతనంగా బొగ్గు బావులు సాధిస్తామని , సింగరేణి కార్మికుల చిరకాల కోరిక అయినటువంటి సొంత ఇంటి కల , కార్మికుల పెర్క్ పై ఆదాయపన్ను రద్దు చేసే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. అదేవిధంగా 136 సంవత్సరాల చరిత్రలో సింగరేణిలో కాంట్రాక్టు ఉద్యోగులకు 5000 రూపాయలు ఇప్పించిన ఘనత ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ సాధించామని తెలియజేశారు. ఐఎన్టీయూసీ యూనియన్ సింగరేణి సంస్థ పరిరక్షణ , ఉద్యోగుల సంక్షేమం , ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలను కాపాడడం , నూతన హక్కుల సాధన విషయంలో ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని తెలియజేశారు. నూతనంగా కమిటీలో నియమితులైన మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ కాజా మొయినుద్దీన్ , ఓల్డ్ సిహెచ్పి ఇన్చార్జి చంద్రమౌళి , మైన్స్ కమిటీలో సభ్యునిగా దావూద్ అలీ , ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా జనగామ శ్రీనివాస్ , నాగేంద్రరావు మరియు ఇతర నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ , జాయింట్ సెక్రటరీ నాగ ప్రకాష్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ కాసర్ల సమ్మయ్య , సెంట్రల్ కమిటీ నాయకులు సకినాల సమ్మయ్య , రామారావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ ఓసి ) , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి ) , జే.వి.ఆర్ ఓసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , ఐ వి రెడ్డి , రామచందర్ , దావూద్ , నరేందర్ , ఖాజా మొయినుద్దీన్ , రత్నాకర్ , కలవల శ్రీనివాస్ , పొట్టి కిరణ్ , మురళి , వెంకటస్వామి , జనగామ శ్రీనివాస్ , షట్రక్ బాబు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కిట్స్ వరంగల్ లో యాంటీ డ్రగ్స్ సైబర్ క్రైమ్ మరియు విద్య ప్రాముఖ్యత పై సెమినార్ నిర్వహణ




**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్:**జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐ పి ఎస్, ఆదేశాల మేరకు మధ్యాహ్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని కిట్స్ కాలేజ్ లో యువత గంజాయి, డ్రగ్స్, గుట్క, ఆన్ లైన్, మోసాలు, బారిన పడవద్దని, అలాగే చదువు యొక్క ప్రాముఖ్యత, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, గురించి మరియు రోడ్డు ప్రమాదాలు, డయల్100, షీ టీమ్స్, ఈవ్ టీజింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్, తల్లి తండ్రులు చెప్పిన విధంగా నడుచు కోవాలని, మరియు సైబర్ మోసాల బారిన పడవద్దని, సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి తెలుపుతు, గంజాయి, గుట్కా, డ్రగ్స్, మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు, దూమపానం కు దూరంగ వుంటామని, విద్యార్థులచే ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి కే యూ సి ఎస్ ఐ రవీందర్, కిట్స్ కాలేజ్ ఆంటీ డ్రగ్స్ కమిటీ అధ్యక్షులు, శ్రీధర్, నాగార్జున రెడ్డి కాలేజ్ అధ్యాపక బృందం, బ్లూ కోట్ కానిస్టేబుల్ ఆఫీసర్స్, కళా బృందం ఇంచార్జి ఉమెన్ ఏఎస్ఐ నాగమణి, సభ్యులు, హెచ్ సి ఎస్ విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య పి సి పూల్ సింగ్, శ్రీనివాస్, విక్రమ్ రాజు, చిరంజీవి, మరియు కాలేజ్ స్టూడెంట్స్ మరియు ఇతరులు, మొత్తం 300 మంది పాల్గొన్నారు.

## జువినైల్ వెల్ఫేర్ కరక్షన్ సర్వీస్, వెల్ఫేర్ ఆఫ్ స్ట్రీట్ చిల్డ్రన్స్ లో మెడికల్ క్యాంపు నిర్వహణ

**యు.ఎఫ్. డబ్ల్యూ.సి. ఎం.జి.ఎం. హాస్పిటల్ డాక్టర్.ఎం.యశస్విని**



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ :**అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ (పీ.పీ యూనిట్) ఆధ్వర్యంలో వరంగల్ ఆటోనగర్ లోని జువెనైల్ వెల్ఫేర్ కరెక్షన్ సర్వీస్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ స్ట్రీట్ చిల్డ్రన్స్ లో మెడికల్ క్యాంపు నిర్వహించి వారికి మందులు పంపిణీ చేసిన డాక్టర్. ఎం. యశస్విని. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్. ఎం. యశస్విని విద్యార్థులకు మెడికల్ చెకప్ చేసి మాట్లాడుతూ వ్యాధులు ప్రబలకుండా చూసుకొని, వేడి ఆహారం తీసుకో వాలని, ముఖ్యంగా గుడ్లు, పాలు, బ్రెడ్ మొదలైనవి తీసుకుంటే ఆరోగ్యం బాగా ఉంటుందని తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సూపర్డెంట్ శ్రీదేవి, ఎం.జి.ఎం. (పీ.పీ యూనిట్) హెచ్.వీ.నర్మద, రామ రాజేష్ ఖన్నా, ఆశా కార్యకర్త నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల పట్ల ప్రభుత్వం నిర్బంధం దుర్మార్గం

**ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు సొల్లు శాంత**



**మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 25 మార్చ్:**ఆశా వర్కర్లపై ప్రభుత్వం పోలీసుల దౌర్జన్యాన్ని నిరసిస్తూ ఆశా వర్కర్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఇల్లంతకుంట మండలంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిరసన ప్రదర్శనలు చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిసే లోపు ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీ ప్రకారం ఫిక్స్ వేతనం 18000 /- నిర్ణయించాలి అన్నారు. ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని కోరుతున్నాం. లేనియెడల మండల జిల్లా స్థాయిలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఆశ వర్కర్లు కట్కూరి కస్తూరి,తడకపెల్లి అరుణ, విజయ, లక్ష్మి,మచ్చ పద్మ, సంతోష, మమత తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు బస్సు ఢీకొని మహిళా మృతి




**మన ప్రజా ప్రతి నిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 25:**మాసాయిపేట్ (మం) స్టేషన్ మాసాయిపేట్ గ్రామ సమీపంలో 44వ జాతీయ రహదారి పై ఆరెంజ్ ట్రావెల్ బస్సు ఢీకొని ఓ మహిళ మృతి,మృతురాలు కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం కొట్టాల గ్రామానికి చెందిన సాయవ్వ(45)గా గుర్తింపు రైలు దిగి 44వ జాతీయ రహదారిపై ఉదయం ఏడు గంటలకు నడుచుకుంటూ వెళ్తున్నతుండగా కామారెడ్డి నుండి హైదరాబాద్ కు వెళ్తున్న ఆరెంజ్ ప్రైవేట్ ట్రావెల్ బస్సు మహిళను ఢీకొట్టడంతో మహిళ అక్కడికక్కడే మృతి చెందారు,విషయం తెలుసుకున్న రామయంపేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్ రాజా గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, ప్రైవేట్ ట్రావెల్ బస్సును తూప్రాన్ పోలీస్ తరితలించారు,చేగుంట పోలీస్‌లు కేసునమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు,

## ఐకేపీ గ్రామదీపికల అరెస్టు అప్రజాస్వామికం:మల్లూరు చంద్రశేఖర్(సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు)




**వేంసూరు,మార్చి25,మన ప్రజాప్రతినిధి న్యూస్:-**బుధవారం ఐకేపీ గ్రామదీపికలకు(వి.ఓ.ఏ లు) కనీస వేతనాలు నేరుగా సెర్ఫ్ ద్వారా ఇవ్వాలని కోరుతూ సీఐటీయూ తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తుగా బుధవారం ఉదయం వేంసూరు పోలీసు లు గ్రామదీపికలను అరెస్టు చేశారు.అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, అరెస్టులు అప్రజాస్వామికమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు .అరెస్టయిన వారిలో వి.శృంగారం,అల్లి మల్లిశ్వరి, కిన్నెర సుగుణ,కలపాల భవాని లు వున్నారు.

## కుటుంబానికి అండగా బీమా బ్యాంక్ మేనేజర్ వేణు




**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చి 25:**నేటి సమాజంలో పరిస్థితులు ఎలా మారుతూ ఉంటాయో ఎవరూ ఊహించిన పరిస్థితి, కుటుంబ యజమాని కి ఏదైనా ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగితే ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉంటుందని,అందుకే ప్రతి ఒక్కరు బీమాచేసి కుటుంబానికి అండగా నిలవాలని పాత సెంటర్లో ఉన్న ఎస్ బి ఐ బ్రాంచ్ మేనేజర్ వేణు అన్నారు. మండల పరిధిలోని తాళ్ళమడ గ్రామానికి చెందిన సూర్యకాంతం నవ కిరణ్ గత రెండు నెలల క్రితం పి ఎం జె జె బి వై పథకం కింద 430 రూపాయలతో బీమా చేయించుకున్నాడు. అతను అనారోగ్య పరిస్థితులు మరణించగా,మంగళవారం అతని భార్య నాగలక్ష్మి 2 లక్షల బీమా చెక్కును పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబం అవటంతో కుటుంబానికి ఎంతో కొంత అండగా భీమా సొమ్ము నిలుస్తుందని,ప్రతి ఒక్కరు భీమా పై అవగాహన పెంచుకొని బీమా చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ వీరాంజనేయులు, సి ఎస్ పి చల్లగుండ్ల వాసంతి ఉన్నారు.

## ఆట బొమ్మలే పిల్లలకు ఆనందాన్ని, సంతోషాన్ని, ఆరోగ్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి......

**మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య**



**మనప్రజాప్రతినిధి//దినపత్రిక , చేర్యాల, జనగామ:**సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చేర్యాల మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య మాట్లాడుతూ ఆట బొమ్మలే పిల్లలకు ఆనందాన్ని, సంతోషాన్ని, ఆరోగ్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అని అన్నారు.రిలయన్స్ ఫౌండేషన్ వారు ఆట బొమ్మలను అందించడం అభినందనీయమని అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీం గిరి కార్ కిషన్, ఉపాధ్యాయులు దొంగల ఆయిల్ రెడ్డి, అంగన్వాడి టీచర్లు గర్నపెల్లి ఉపేంద్ర,కత్తుల అండాలు,విద్యార్థుల తల్లిదండ్రులు,ఆయాలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ముట్టడించిన జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు

**-ఉద్యోగాలు ఇవ్వండి యువకుల చేతులకు సంకెళ్లు కాదు అనే నినాదంతో జాతీయ యువజన కాంగ్రెస్**





**మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ:**ఉదయ భాను చిబ్ పిలుపు మేరకు జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి సూచన మేరకు మరియు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, జక్కిడి శివచరణ్ రెడ్డి పిలుపు మేరకు ఈరోజు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆధ్వర్యంలో డిల్లీకి బయలుదేరి పార్లమెంట్ ముట్టడించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందిగ రాకేష్ కృష్ణ జనగామ జిల్లాయువజన కాంగ్రెస్ ఉపధ్యక్షుడు.చెట్కూరి కమలాకర్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందే నాని బాబు, ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎన్నికల్లో కేవలం మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన బీజేపీ ప్రభుత్వం ఉద్యోగాలు అడిగితే విద్యార్థుల చేతులకు సంకెళ్లు వేసి లక్షలాది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని విమర్శించారు. ఈ కేంద్ర ప్రభుత్వ నియంత పాలనకు రాబోయే కాలంలో దేశ ప్రజలు కచ్చితంగా గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సూర్య చంద్రులు ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుంది

**సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**
**చేర్యాలలో సీపీఐ భారీ ర్యాలీ బహిరంగ సభ**







**మనప్రజాప్రతినిధి//జనగామ:**చేర్యాల : గ్రామ గ్రామాన కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి కార్యకర్తలు సన్నద్ధం కావాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి తెలిపారు. సిపిఐ 100 వసంతాల వార్షికోత్సవాల సందర్భంగా మంగళవారం చేర్యాల పట్టణంలోని గాంధీ చౌరస్తా నుండి అంగడి బజార్ వరకు సీపీఐ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం షాది ఖానా ఫంక్షన్ హాల్ లో జరిగిన బహిరంగ సభకు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. 1925 డిసెంబరు 26న కాన్పూర్‌లో భారత కమ్యూనిస్టు సిపిఐ ఆవిర్భావమై వందేళ్లు పూర్తి అయిన సందర్భంగా సిపిఐ పార్టీ నిరంతరం భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సామాజిక న్యాయం కోసం అణగారిన వర్గాల ఆశయాల సాధనకు పోరాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభించిన ప్రజావ్యతిరేక విధానాలపై అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తూ, త్యాగాలు కలిగిన గొప్ప చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు, ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ శ్రేణులు బలమైన ఉద్యమ పోరాటాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. అనంతరం సిపిఐ రాష్ట్ర నాయకులను సీనియర్ నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, సిపిఐ జనగామ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపే మల్లేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బట్టు దయానంద రెడ్డి, అందే అశోక్, వందలాదిమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠకులకు అవసరమైన వసతుల కల్పనకు కృషి







**ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందుబాటులో పెట్టాలి**

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:**జిల్లా గ్రంధాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఖమ్మం పాఠకులకు జిల్లా కేంద్రంలో ఉన్న గ్రంథాలయంలో అవసరమైన వసతుల కల్పనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఉన్న గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.గ్రంథాలయంలో ఉన్న ఆర్.ఓ. వాటర్ ప్లాంట్, టాయిలెట్స్, నూతనంగా నిర్మించిన ప్రహరీ గోడను పరిశీలించారు. ఆవరణ మొత్తం చదును చేయాలని అన్నారు. మొక్కలను పెంచాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఉన్న పాఠకులతో, పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ముచ్చటించారు. ఏ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నారు, ఎటువంటి పుస్తకాలు కావాలో వివరాలు అందిస్తే పది రోజుల్లో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. పోటీ పరీక్షలకు సంబంధించి ప్రతి సంవత్సరం అప్ డేట్ అయిన పుస్తకాలను ఉంచాలని, ఎప్పటికప్పుడు పాతవి మార్చాలని, పాఠకులు యువకులతో చర్చించి పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యేందుకు ప్రతి విభాగం వారీగా అవసరమైన పుస్తకాల జాబితాను తయారు చేసి వెంటనే అందించాలని కలెక్టర్ గ్రంథాలయ నిర్వాహకులకు సూచించారు. గ్రంథాలయంలో ఈ- లైబ్రరీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన కంప్యూటర్లు, హెడ్ సెట్ లను అందిస్తామని, ఇంటర్నెట్ కనెక్షన్ ఏర్పాటు చేసి పాఠకులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. లైబ్రరీలో పాఠకులందరికీ 15 రోజులలో ఐడి కార్డులు అందించాలని కలెక్టర్ సూచించారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించుకున్న తర్వాత ఇతరులకు సహాయం చేయాలనే దృక్పథం ఉండాలని కలెక్టర్ తెలిపారు. మరో నలుగురికి సహాయం చేసినప్పుడు వచ్చే సంతృప్తి అధికంగా ఉంటుందని అన్నారు. సమాజంలో మనం కోరుకునే మార్పు సాధనకు మనం కృషి చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ లైబ్రరీ పరిశీలన సందర్భంగా లైబ్రరీ కార్యదర్శి వి. అర్జున్, లైబ్రరీయన్ లు కె. రవిబాబు, బి. బాబు రావు, క్లర్క్ విజయ్ భాస్కర్, పాఠకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## చక్రయ్య హత్య కేసులో మరో 15 మంది నిందితులను అరెస్ట్ చేసిన నూతనకల్ పోలీసులు



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:**సూర్యాపేట డివిజన్ డిఎస్పి కార్యాలయం సూర్యాపేట సబ్ డివిజన్ కార్యాలయం నందు నిందితుల అరెస్ట్ వివరాలు వెల్లడించిన కేసు దర్యాప్తు అధికారి తుంగతుర్తి సర్కిల్ సిఐ శ్రీను.మిర్యాల గ్రామంలో ఈనెల 17 వ తేదిన జరిగిన మెంచు చక్రయ్య హత్య కేసు కు సంబంధించి మంగళవారం రోజు మరో 15 మందిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను తెలిపారు. తప్పించుకుని తిరుగుతున్న వీరిని నమ్మదగిన సమాచారం మేరకు ఎర్రపాహాడ్ గ్రామం అడ్డ రోడ్డు వద్ద నూతనకల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు పంచుల సమక్షంలో పట్టుబడి పంచనామా నిర్వహించడం జరిగినది. హత్యకు సంబందం కలిగి ఉన్నారు అని సిఐ తెలిపినారు. అరెస్ట్ చేయబడిన నిందితులు..ఎ-9 అనంతుల నాగరాజు,ఎ-11 మోసంగి భరత్,ఎ-13 పెద్దింటి గంగమల్లు,ఎ-18 చెలగల సంతోష్,ఎ-19 కనకటి సతీష్,ఎ-27 పెద్దింటి నాగయ్య, ఎ-28 వీరమల్ల మల్లయ్య ఎ-32 కట్ల వెంకన్న, ఎ-33 వర్థెల్లి మహేష్, ఎ-34 మోసంగి రాకేష్, ఎ-36 తరాజుల సైదులు, ఎ-37 అనంతుల శ్రీధర్,ఎ-38 పెద్దింటి మహేష్,ఎ-39 ఉప్పల వెంకన్న, ఎ-40 పెద్దింటి లింగుస్వామి.

## సత్తుపల్లి పట్టణంలో వెంగళరావు నగర్ కాలనీ మేరాజ్ మస్జిద్ లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ నేత మట్టా దయానంద్





**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 25.:**ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలోని స్థానిక వెంగళరావు నగర్ కాలనీ మేరాజ్ మసీదులో మంగళవారం సాయంత్రం జరిగిన ఇఫ్తార్ విందులో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసాలు ఉంటున్న ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇఫ్తార్ విందులు మన దేశంలో మతసామరస్యానికి వేదికలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి జామే మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్ , జనరల్ సెక్రటరీ మహమ్మద్ కమల్ పాషా,మేరాజ్ మసీద్ కమిటీ అధ్యక్షుడు షేక్ సలీం బేగ్, సెక్రటరీ షేక్ మస్తాన్,మాజీ కౌన్సిలర్ నాగుల్ మీరా, మహ్మద్ గఫార్ ఖాన్,సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు దోమ ఆనంద్ బాబు,సత్తుపల్లి టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాదె చెన్నకేశవరావు,ఇమ్మనేనిప్రసాద్,చల్లగుల్ల గోపాలకృష్ణ,నరేందర్‌రెడ్డి,ఇతరాంగ్రెస్‌నేతలు పాల్గొన్నారు

## శివయ్య సేవలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కన్వీనర్ డాక్టర్ షితీజ్ బాలి



**మనప్రజాప్రతినిధి//శ్రీకాళహస్తి :**భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ శ్రీ కోలా ఆనంద్ సూచనలతో శ్రీకాళహస్తి ముక్కంటి ఆలయానికి డిల్లీ నుంచి ఇచ్చేసిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హెడ్క్వార్టర్స్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కన్వీనర్, ఐ.ఎం.ఎ. ఎంపవర్ వింగ్ జాతీయ కోశాధికారి శ్రీ షితీజ్ బాలి వారితో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కౌన్సిల్ మెంబరు డాక్టరు దగ్గుమాటి శ్రీహరి శ్రీకాళహస్తీశ్వరా స్వామీ అమ్మవార్ల దర్శనం చేసుకున్నారు. అనంతరం వేద పండితుల చేత ఆశీర్వాదం మరియు తీర్థప్రసాదాలను స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కో -కన్వీనర్ మేలాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర సభ్యులు ఎస్వీ రమణ, తొట్టంబేడు మండల అధ్యక్షులు వేడం కృష్ణయ్య, కటికం చెందు రాయల్, మండల యువమోర్చా అధ్యక్షులు సింగమాల కుమార్ పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన సింజెంట్ గ్లోబుల్ టీం యాజమన్యం



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 25:** మెదక్ జిల్లా చేగుంట మండల్, పొలంపల్లి గ్రామంలో సింజంట కంపెనీ గ్లోబల్ టీం పర్యటించి, సింజంట రైతుల, లేబర్ భద్రత కోసం పరిశీలించడానికి అమెరికా నుండి ఇండియాకు వచ్చారు,, సింజంట పరిశ్రమ యజమాన్యం కంపెనీ చేస్తునటువంటి భద్రత గురించి రైతుల నుండి వివరాలు సేకరించారు, అనంతరం పిపిఈఎస్ గురించి అవగాహన కల్పించి రైతులతో మాట్లాడి రైతు అభిప్రాయాలు తెలుసుకున్నారు, కూలీలతో సింజెంట కంపెనీ యాజమాన్యం వారు మాట్లాడుతూ మీ భద్రత కోసం మా కంపెనీవారు కూలీల కోసం ఇస్తున్న సేఫ్టీ కోసం వారిని వివరాలు సేకరించారు, కూలీలు మాట్లాడుతూ సింజంట కంపెనీ వారు మాకు పనికి రాగానే ముద్దుగా సేఫ్టీ గురించి వివరించి మాకు లేటెస్ట్ షూస్, టోపీ,షర్ట్,గ్లౌజ్,ఇవ్వడం జరుగుతుంది అన్ని వారు తెలిపారు సింజంట గ్లోబుల్ మేనేజర్, మీ పొలంపల్లి సింజంట రైతులను, వివరణ, కోరారు మీకు మా నుండి ఎలాంటి సహాయం కావాలన్న, మా కంపెనీ యాజమాన్యానికి తెలపగలరు అని వారు అడగగా పోలంపల్లి సింజంట రైతులు మా ఊరికి బస్టాండ్ శిథిలమై ఉన్నది, దానిని పునర్నిర్మించాలని రైతులు వారి తరఫున సింజంట ఆర్గనైజర్ చౌడం శ్రీనివాస్, వారిని కోరారు, బస్టాండ్ పునర్నిస్తే పొలంపల్లి ప్రజలు సింజెంట కంపెనీ పేరు ఎప్పటికీ గుర్తుండేలా ఉంటుందని దానికి కూడా సింజంట బస్టాండ్ అని ప్రజలు పిలుస్తారని మా ఊరి ప్రజలు ఎప్పటికీ మర్చిపోరు, కాబ్బటి బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని వారి కోరారు, దానికి గ్లోబల్ యజమాన్యం సానుకూలంగా స్పందించారు, ఈ కార్యక్రమంలో, సింజంట మేనేజర్, యాజమాన్యం, సింజంట ఆర్ పియం, టిపియం, ఆర్గనైజర్, సూపర్వైజర్స్, ఫీల్డ్ అసిస్టెంట్, సింజంట రైతులు, లేబర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అదనపు ఆదాయం వ్యాపకంగా తేనెటీగల పెంపకం

**వనపర్తి జిల్లా25 మన ప్రజా ప్రతినిధి:**(పెద్దమందడి మండలం) రైతులు తేనెటీగల పెంపకాన్ని అదనపు ఆదాయపు వ్యాపకంగా, వ్యవసాయ ఆధారిత పరిశ్రమగా చేపట్టవచ్చని మోజర్ల ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య అన్నారు.
శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ పరిధి లోని ఉద్యాన కళాశాల వేదికగా జిల్లా స్థాయి తేనెటీగల పెంపకం శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. హైదరాబాదులోని రాజేంద్రనగర్ లో గల కూరగాయల పరిశోధన స్థానం ఆధ్వర్యంలో ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం ఈరోజు మొదలైంది. ఈ సందర్భంగా డాక్టర్ పిడిగం సైదయ్య మాట్లాడుతూ... భారతదేశంలో లభించే తేనే అత్యంత శ్రేష్టమైనదని, పోషక విలువలతో పాటు ఔషధ గుణాలు ఉండటం వల్ల ఎగుమతికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని అన్నారు. తేనెటీగలు పెంపకం వ్యవసాయ ఆధారిత పరిశ్రమగా ఎదిగితే రైతులకు అదనపు ఆదాయం కచ్చితంగా లభిస్తుందని పేర్కొన్నారు. వ్యవసాయానికి, పర్యావరణానికి, మానవ సమాజానికి ఎక్కువగా ఉపయోగపడి ఏకైక పరిశ్రమగా తేనెటీగల పెంపకం పేరు పొందిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో సాధించబోయే తీపి విప్లవానికి ప్రధాన భూమిక తేనెటీగల పెంపకం అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనేక బ్యాంకులు, ప్రభుత్వ







విభాగాలు తేనెటీగల పెంపకానికి ఆర్థిక మద్దతు ఇస్తున్నాయని, లోన్లు సైతం ఏర్పాటు చేస్తున్నందు వల్ల రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకుని అదనపు ఆదాయం పొందాలని రైతులను కోరారు. కేవలం కుటుంబ సభ్యులతోనే తక్కువ పెట్టుబడి తో సంవత్సరం అంతా ఉపాధి తేనెటీగలు పెంపకంతో సాధ్యమవుతుందని తెలిపారు. తేనెకు ఎంతకాలమైన నిలువ ఉండే సామర్థ్యం ఉంటుందని అందువల్ల నష్టాలు ఎట్టి పరిస్థితుల్లో కూడా ఉండవని, లాభసాటి వ్యాపారానికి తేనెటీగల పెంపకం మొదటి ప్రాధాన్యత అని డాక్టర్ పిడిగం సైదయ్య తెలిపారు. ఇప్పటికి తేనెటీగల పెంపకంలో అనుభవం పొందిన రైతులు, పరిశ్రమల దగ్గర రైతులకు శిక్షణ ఇప్పిస్తామని శాస్త్రవేత్త డాక్టర్ బి.ఎస్. కె. నిఖిల్ తెలిపారుఈ కార్యక్రమంలో కూరగాయల పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ బి ఎస్ కే నిఖిల్, విస్తరణ అధికారి పోతరాజు యాదయ్య, అలాగే భూత్పూర్, పెద్దమందడి, కొత్తకోట మండలాల పరిధిలోని గ్రామాలకు చెందిన రైతులు సుమారు 30 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన శిక్షణ దారులు, సోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ షహనాజ్ మాట్లాడుతూ... ఆరు రోజుల కార్యక్రమం లో తేనెటీగల జాతులు, శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకం, తేనె పట్టు నిర్వహణ, తేనె తీయుట విధానం మరియు తేనెటీగల పెంపకం ద్వారా లభ్యమయ్యే ఉత్పత్తులు మార్కెటింగ్ మెలకువల గురించి శిక్షణ ఇస్తామని తెలిపారు.

# ముస్లింలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

**మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది**
**సోదర భావాన్ని పెంపొందించేవి ఇఫ్తార్ విందులు**
**దావత్ - ఏ - ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు**

**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ :**మానవతా విలువలతో మనిషి మహోన్నతుడి గా మారాలన్నదే ఉపవాసాల అసలు ఉద్దేశ్యం అని వర్ధన్నపేట నియోజక వర్గ ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అన్నారు. తమ జీవిత సౌదాల్ని సత్యం, న్యాయం, ధర్మం అనే పునాదుల మీద నిర్మింప చేసుకునేందుకు ఉపయోగపడే సాధనమే ఉపవాస వ్రతం అన్నారు. మంగళవారం హసన్ పర్తి మండల పరిధిలోని కే ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన దావత్ - ఏ - ఇఫ్తార్ ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి, హనుమకొండ జిల్లా గ్రంథాలయ చైర్మన్



మహమ్మద్ అజీజ్ ఖాన్, అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి లతో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సెక్యులర్ పార్టీ అన్నారు. గంగా జమున తెహజీబ్ మన సంస్కృతిలో ఒక భాగం అన్నారు. పండుగలు ఏమైనా అందరం కలిసి కట్టుగా చేసుకుంటేనే బాగుంటుందన్నారు. 30 రోజుల పాటు ఉపవాస దీక్షను చేస్తున్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి అనే నానుడిని అందరూ అలవర్చుకుంటే బాగుంటుందని ఎమ్మెల్యే నాగరాజు ఆకాంక్షించారు. అనంతరం సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఫింగిలి వెంకట్రామి రెడ్డి, టిపిపిపి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మనీ శేకర్ రావు, ఆత్మకూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పినింటి అనిల్ రావు, హసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, కార్పొరేటర్లు వరుణగంటి అరుణ కుమారి, జక్కుల రజిత తో పాటు జిల్లా మైనారిటీ నాయకులు మహమ్మద్ చోటే, సయ్యద్ ఇంతియాజ్, హసన్ పర్తి మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ అన్వర్ ఖాన్, సయ్యద్ జలీల్, మొహమ్మద్ అఫ్జల్, సయ్యద్ సలీం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్ గ్రామ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు మహిళలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ చట్టం ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్:**గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ చట్టం ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జరిగిన పిసి అండ్ పి ఎన్ డి టి అథారిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చట్ట నియమాలను పాటించాలని, సక్రమంగా రికార్డులు నిర్వహించాలని, ప్రతి హాస్పటల్లో పిసి అండ్ పి ఎన్ డి టి చట్టానికి సంబంధించిన బోర్డును అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలని, వైద్యాధికారులు రిజిస్టర్ అయిన కేంద్రాలనే కాక రిజిస్టర్ గాని ఆసుపత్రులను కూడా తనిఖీ చేయాలని అన్నారు. ప్రజలలో



అవగాహన కల్పించేందుకు పబ్లిక్ స్థలాల్లో గోడ పత్రికలను ప్రదర్శించాలనీ స్వచ్ఛంద సంస్థలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశాలు, ఎస్ హెచ్ జి గ్రూపులను కూడా భాగస్వాములు చేయాలన్నారు. గ్రామాల్లోని మహిళలకు అవగాహన కల్పించడమే గాక గర్భిణీ స్త్రీలపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ ఓ డాక్టర్ అప్పయ్య, డిఆర్డిఓ మీనా శ్రీను, డిడబ్ల్యుఓ జయంతి కమిటీ సభ్యులు ఇవి శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ కరుణాకర్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ మంజుల మరియు పాల్గొన్నారు.

# కొత్త సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకుందాం..: పోకల

**-శ్రీ విశ్వావసు నామ "ఉగాది" నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకుందామని టిపిసి మాజీ బోర్డు మెంబర్, భాజపా జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు..**

**మనప్రజాప్రతినిధి//హుజూర్ నగర్:**మంగళవారం మండలంలోని పొనుగోడు గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో మహిళా భక్తులతో కలిసి ఉగాది పండుగ విశిష్టతను తెలుపుతూ ప్రచారం నిర్వహించారు. మన సంస్కృతి సాంప్రదాయాలకు తలమానికంగా ఉగాది పంచాంగ శ్రవణం నిలుస్తుందన్నారు. ప్రాశ్చాత్య విష సంస్కృతి వలయంలో చిక్కుకుని, మన తొలి పండుగ వేడుకలను విస్మరించి బ్రిటిష్ క్యాలెండర్ లోని జనవరి



ఒకటో తారీఖున కొత్త సంవత్సరం అంటూ వేడుకలు జరుపుకునే దుస్థితి దౌర్భాగ్యకరమన్నారు. యావత్ భారతీయ సమాజం అనుసరిస్తున్నటువంటి పంచాంగ తిథి నక్షత్రాల ముహూర్త బలములను సూచించే ఉగాది పర్వదినం రోజున అబ్బురప ^రిచేలా ఘనంగా కొత్త సంవత్సర జరుపుకుందామ న్నారు. ఆనాడు వేకువజామునే మన ఇంటి ముంగిళ్లలో కల్లాపు చల్లి కొత్త సంవత్సర శ్రీ విశ్వావసు నామ ఉగాది నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్తూ ముగ్గులు పెట్టాలన్నారు. ఉగాది పచ్చడి, నైవేద్యాలను సేవించి, సాయంత్రం నాలుగు గంటలకు రామాల యంలో నిర్వహించే పంచాంగ శ్రవణం కార్యక్రమంలో అందరం పాల్గొందామన్నారు. కార్యక్రమంలో బొలిశెట్టి వినోద, మలికంటి యశోద, బాల్తు వరమ్మ, , బాల్తు నాగమణి, బత్తిని సుగుణమ్మ, పోకల రాజేశ్వరి, పోకల సంధ్య, తదితరులున్నారు.

# చేప కాదిది పోషకాల పుట్ట..! ఒక్క ముక్క తింటే చాలు 300లకు పైగా రోగాలు పరార్..!!



పోనో చేపలోని ప్రోటీన్ కండరాల పెరుగుదలకు సహాయ పడుతుంది. ఆకలిని నియంత్రిస్తుంది. ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. పిల్లల పెరుగుదల, ఆరోగ్యంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఆరోగ్యకరమైన గుండెకు ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు చాలా అవసరం. మన శరీరాలు ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలను ఉత్పత్తి చేయవు. కాబట్టి, వాటిని సమతుల్య ఆహారం నుండి పొందేలా చూసుకోవడం చాలా ముఖ్యం. ఇది. .ఆరోగ్యం విషయానికి వస్తే వైద్యుల నుండి పోషకాహార నిపుణుల వరకు అందరూ ముందుగా కూరగాయ లు, పండ్లు తినాలని సిఫార్సు చేస్తారు. కానీ, వీటిలో చికెన్, మటన్, చేపలు, రొయ్యలు వంటి సముద్ర ఆహారం కూడా మనకు కావాల్సిన పోషక వనరులు కలిగి ఉంటుంది. అయితే, మటన్ ఎక్కువగా తినడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. అందుకే చాలా మంది చికెన్ ఎక్కువగా తినడాని కి ఇష్టపడతారు. వివిధ పోషకాలతో సమృద్ధిగా ఉండే చేపలు, ఇతర సముద్ర ఆహారాలు కూడా మాంసాహార జాబితాలోకి చేరుస్తారు. ప్రతిరోజూ చేపలు తినడం వల్ల మొత్తం శారీరక పనితీరు మెరుగుపడుతుంది. వివిధ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇక్కడ మనం పోషకాలకు నిలయంగా పిలిచే ఒక చేప గురించి తెలుసుకోబోతున్నాము. పోనో చేపలోని ప్రోటీన్ కండరాల పెరుగుదలకు సహాయపడుతుంది. ఆకలిని నియంత్రి స్తుంది. ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. పిల్లల పెరుగుదల, ఆరోగ్యం లో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఆరోగ్యకరమైన గుండెకు ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు చాలా అవసరం. మన శరీరాలు ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలను ఉత్పత్తి చేయవు. కాబట్టి, వాటిని సమతుల్య ఆహారం నుండి పొందేలా చూసుకోవడం చాలా ముఖ్యం. ఇది మెదడు పనితీరు, జ్ఞానాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దాదాపు 100 గ్రాముల పోనో చేప 106 కేలరీలను అందిస్తుందని చెబుతారు. అందువల్ల ఇది పిల్లల నుండి పెద్దల వరకు అందరికీ మంచి పోషకాహార వనరుగా పరిగణించబడుతుంది. పోనో చేప. ఇది మనకు కావాల్సిన పోషకాల నిధిగా పిలుస్తారు. దీంతో మనిషి శరీరం, ఆరోగ్యానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, రోగనిరోధక శక్తి, చర్మ ఆరోగ్యాన్ని మెరుగు పరిచే లక్షణాలు సమృద్ధిగా నిండివుంటాయని పోషకాహార నిపు ణులు చెబుతున్నారు. పోనో చేపలో కాల్షియం, భాస్వరం పుష్క లంగా ఉంటాయి. ఇది ఎముకలు, దంతాలకు మంచిది పోనో చేపలో ప్రోటీన్, విటమిన్ ఎ, విటమిన్ డి, కాల్షియం, భాస్వరం, అయోడిన్, మెగ్నీషియం, సెలీనియం కూడా పుష్కలంగా ఉన్నా యి. పోనో చేపలో ఉండే విటమిన్ ఎ, దృష్టిని పదునుపెడు తుంది. కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అదనంగా, ఇది కంటి రెటీనా, బయటి పొరను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయ పడుతుంది .అంతేకాదు..పోనో చేపలో విటమిన్ ఇ పుష్కలంగా ఉండటం వల్ల ఇది చర్మ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. వృద్ధాప్య సంకేతాలను దూరం చేస్తుంది. అదనంగా రోగనిరోధక శక్తిని మెరుగుపం ^చడానికి విటమిన్ E కూడా అవసరం. పోనో చేపలోని ప్రోటీన్ కండరాల పెరుగుదలకు సహాయపడుతుంది ఆకలినినియంత్రిస్తుంది. ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతినికలిగిస్తుంది పిల్లల పెరుగుదల, ఆరోగ్యంలో ముఖ్యమైనపాత్ర పోషిస్తుంది. ఆరోగ్యకరమైన గుండెకు ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు చాలా అవసరం.

# పుట్టుచీర కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి



**వనపర్తి జిల్లా25 మన ప్రజాప్రతినిధి:**హైదరాబాద్ కొండాపూర్‌లోని, ఓ ఫంక్షన్ హాల్లో మంగళవారం జరిగిన పెద్దమందడి మండలం మనగిల్ల గ్రామానికి చెందిన మంగలి వెంకట్రాములు, మనవరాలు యశస్విని పట్టుచీర కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. పిల్లల జీవితాల్లో ముఖ్యమైన రోజులను ఈ విధంగా నిర్వహించుకోవడం శుభసూచకమని, ఇలాంటి ఆనందాలు వారి భవిష్యత్తులో మరుపురాని జ్ఞాపకాలుగా మిగిలిపోతాయని ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మనిగిల్ల గ్రామ సర్పంచ్ సరితా తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమల మహేష్, ఆర్యభవన్ శ్రీను, చీర్ల శేఖర్, గ్రామస్తులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి ధైర్యం చెప్పిన కల్వకుంట్ల వంశీధర్ రావు



**మనప్రజాప్రతినిధి//సిద్దిపేట:**సిద్దిపేట బిఆర్ఎస్ నాయకులు బండం శ్రీనివాస్ రెడ్డి గారి సతీమణి శ్రీమతి బండం శ్వేత గారు అనారోగ్యంతో మరణించడం జరిగింది ఈరోజు బండం శ్రీనివాసరెడ్డి నివాసానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులుకెవిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు గారు వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది.

# క్షయ ను జయిద్దాం



క్షయ... అనుక్షణం భయపెట్టించే అంటువ్యాధినాలుగువేల సంవత్సరాలుగా మానవ మనుగడను శాసిస్తున్న మహమ్మారి. భూమ్మీద క్షయ వ్యాధిగ్రస్తులు అధికంగా ఉన్నది భారతదేశంలోనే. ప్రపంచవ్యాప్తంగా సుమారు కోటి ఎనభై లక్షల మంది టీబీతో బాధపడుతుండగా, అందులో నాలుగో వంతు మనదేశంలోనే ఉండటం ఆందోళనకరం. మనదేశంలో రోజుకు ఎంతోమంది క్షయతో మరణిస్తున్నట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) లెక్కలు వెల్లడిస్తున్నాయి. అందులోనూ ముఖ్యంగా హెచ్ఐవీ, క్యాన్సర్ రోగులు, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడే రోగులు ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తున్నది. ఇలా ఉంటే 1882 మార్చి 24న క్షయవ్యాధికి కారణమయ్యే సూక్ష్మజీవిని జర్మనీ శాస్త్రజ్ఞుడు రాబర్ట్ కోచ్ కనుక్కొన్నాడు. వ్యాధి నివారణకు శ్రీకారం చుట్టాడు. దీనికి గుర్తుగా వందేండ్ల తర్వాత నుంచి ఏటా మార్చి 24ను ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినంగా జరుపుకొంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ వ్యాధి గురించి అవగాహన చేసుకుందాం.

**ఎలా వస్తుంది?**

ఈ వ్యాధి 'మైకోబ్యాక్టీరియం ట్యూబర్క్యులోసిస్' అనే బ్యాక్టీరియా వల్ల వస్తుంది. దీన్ని ట్యూబర్క్యులోసిస్ (టీబీ) అని కూడా పిలుస్తారు. ఈ వ్యాధిగ్రస్తులు మాట్లాడినప్పుడు, దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు, ఉమ్మివేసిన సందర్భాల్లో గాలిలోకి విడుదల అయ్యే తుంపర్ల వల్ల చుట్టుపక్కల వారికి క్షయ సోకుతుంది. ఈ వ్యాధి రెండు రకాలు. మొదటిది ఊపిరితిత్తుల క్షయ, రెండోది ఇతర అవయవాల క్షయ. ఒకరి నుంచి మరొకరికి వ్యాపించేది ఊపిరితిత్తుల క్షయ.

**వ్యాధి లక్షణాలు:**2 వారాలు లేదా అంతకంటే ఎక్కువ రోజులు దగ్గు రావడం. సాయంత్రం, రాత్రి సమయాల్లోజ్వరం, చెమటలుపట్టడం. అవాంఛనీయంగాబరువు తగ్గడం. ఆకలి మందగించడం. ఆయాసం, నీరసించిపోవడం. దగ్గుతోపాటు తెమడలో రక్తం పడటం.

**ఎలా నిర్ధారిస్తారు?**

తెమడ పరీక్ష ద్వారా వ్యాధిని గుర్తిస్తారు. ప్రత్యేక సందర్భాల్లో డీఎన్ఏ పరీక్ష ద్వారా కూడా బ్యాక్టీరియాను గుర్తిస్తారు.

**నివారణ సాధ్యమేనా?**

క్షయను వందశాతం నివారించవచ్చు. అయితే, వ్యాధిని సకాలంలో గుర్తిస్తేనే ఇది సాధ్యమవుతుంది. ఈ దిశగా ముందుగా క్షయ వ్యాధిపై ప్రజల్లో పూర్తి అవగాహన ఉండాలి. వ్యాధి లక్షణాలు కనిపించగానే, లేదంటే రెండు వారాల కంటే ఎక్కువ కాలం దగ్గు ఉంటే వెంటనే వైద్యులను సంప్రందించి క్షయ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి. వ్యాధి ఉన్నట్టు తేలితే వెంటనే మందులు వాడటం మొదలుపెట్టాలి. వైద్యులు సూచించిన మందులను రోగి తు.చ. తప్పకుండా ఆరు నెలలు వాడితే వ్యాధి పూర్తిగా నయమవుతుంది. కానీ, కొంతమంది దగ్గు, జ్వరం తగ్గగానే నెల రోజుల్లోనే మందులు మానేస్తుంటారు. ఇది చాలా ప్రమాదకరం. దీనివల్ల రెండో రకం క్షయ, అంటే మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ ఎండీఆర్ టీబీ వస్తుంది. దీని చికిత్స కాలం 9 నెలల నుంచి ఏడాది కాలం దాక ఉంటుంది. ఈ రకం క్షయకు చికిత్స వ్యయం కూడా ఎక్కువే. పైగా దుష్ప్రభావాలూ అధికంగా ఉంటాయి. ఈ దశలో కూడా మందులు వాడటం నిర్లక్ష్యం చేస్తే వ్యాధి మరింత ముదురుతుంది. ఎక్స్‌టెన్సివ్‌లీ డ్రగ్ రెసిస్టెంట్ ఎక్స్‌డీఆర్ టీబీగా రూపాంతరం చెందుతుంది. ఈ దశలో చికిత్స అందించినా పెద్దగా ప్రయోజనం ఉండదు! ఈ మధ్యకాలంలో ఎండీఆర్, ఎక్స్‌డీఆర్ కేసుల సంఖ్య పెరుగుతుండటం బాధాకరం. కాబట్టి, క్షయ గురించి అవగాహన కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్తృత ప్రచారం, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ప్రజలు కూడా క్షయ పట్ల అప్రమత్తంగా ఉండాలి. దేశంలో 40 శాతం కన్నా ఎక్కువ మంది వరకు టీబీ ఇన్ఫెక్షన్‌కు లోనైన వాళ్లు ఉంటారు. అయితే, ఇన్ఫెక్షన్‌కు గురైన వాళ్లందరికీ క్షయ రాదు. వాళ్లలో రోగ నిరోధక శక్తి తగ్గడం, తగిన పోషకాహారం తీసుకోని సందర్భంలో ఇన్ఫెక్షన్ వ్యాధిగా మారే ప్రమాదం ఉంది. హ్యూమన్ ఇమ్యూనో వైరస్ (హెచ్ఐవీ), క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధి బాధితుల్లో టీబీ వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయి. సకాలంలో వ్యాధిని నిర్ధారించి, కచ్చితమైన మోతాదులో, పూర్తికాలం మందులు వాడితే టీబీని 6 నెలల్లో వంద శాతం నివారించవచ్చు.